ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 23-02-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం జరగనుంది.

2. రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

3. వివిధ పంటల సాగుపై రైతులకు అవగాహన కోసం రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

4. నారాయణ పేట జిల్లా మక్తల్ లో జాతీయస్థాయి క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు

**కేబినెట్ సమావేశం:**

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ మధ్యాహ్నం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సచివాలయంలో ఈ మధ్యాహ్నం జరిగే క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణ, భూసేకరణ, భూముల కేటాయింపులు, తదితర అంశాలపై కూడా క్యాబినెట్‌లో చర్చించనున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదల పైనా చర్చించే అవకాశాలున్నాయి. హైదరాబాద్ మెట్రో తొలి దశ టేకోవర్ అంశంపై కూడా కేబినెట్ సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

–పిటిసి, హైదరాబాద్

**భూసేకరణ పూర్తి....**

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ తెలిపారు. 2027 డిసెంబరు నాటికి దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి 5.5లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. దేవాదులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.

-డెస్క్

**వ్యవసాయ ప్రదర్శనలు:**

వివిధ పంటల సాగు, విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలపై అవగాహన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పరంగా వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. త్వరలోనే సిద్దిపేట జిల్లాలో ప్రదర్శన ఏర్పాటు చేస్తామన్నారు. పొలాల్లో క్షేత్రస్థాయి సందర్శనలు విస్తృతంగా జరుపుతామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు అన్ని విధాలా లాభదాయకమని దీనిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అంతరపంటగా కూడా దీనిని సాగు చేయవచ్చని తెలిపారు.

-డెస్క్

**మక్తల్ క్రీడలు**

రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి క్రీడా పోటీలను నారాయణ పేట జిల్లా మక్తల్ లో నిర్వహించడమే లక్ష్యంగా క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామని.. రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులతో మంత్రి మాట్లాడారు.

బైట్ ... వాకిటి శ్రీహరి

పోటీలో పాల్గొన్న క్రీడాకారిణి, సరియు మాట్లాడుతూ ......

బైట్ ... సరయు, క్రీడాకారిణి

పిటిసి, మహబూబ్ నగర్

**<u>ముగిసిన సి ఎం కప్ పోటీలు:</u>**

రాష్ట్ర స్థాయి సిఎం కప్ 2026 జిమ్నాస్టిక్స్ అండ్ ఆర్టిస్టిక్స్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు కరీంనగర్ లో నిన్న రాత్రి ఘనంగా ముగిసాయి. కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాల లో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గసిరెడ్డి జనార్దన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. 17 జిల్లాల నుండి వచ్చిన సుమారు 300 మంది అథ్లెట్ లు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గసిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ...

బైట్ ... గసిరెడ్డి జనార్దన్ రెడ్డి

-పిటిసి,కరీంనగర్

**<u>సజ్జనార్</u>**

పెళ్లి పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సజ్జనార్ యువతులను హెచ్చరించారు. పెళ్లికి ముందు భావోద్వేగ బ్లాక్‌మెయిల్‌కు లొంగిపోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. కట్నం కోసం వేధించినా, మోసానికి పాల్పడినా పరువు కోసం మౌనంగా ఉండొద్దని.. వెంటనే షీ టీమ్స్ లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని ట్విట్టర్ వేదికగా తెలియచేశారు.

-పిటిసి,హైదరాబాద్

**<u>మిడ్ మానేరు....</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం, మన్వాడ వద్ద గల మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటి విడుదల చేసినట్లు, ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ఎల్ఎండీకి 2 వేల

500 క్యూసెక్కులు, ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా 400, ఎడమకాల్వ ద్వారా 5 క్యూసెక్కులు నీరు విడుదల చేసినట్లు తెలిపారు.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల

**కాటన్ కార్పొరేషన్...**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోళ్లను ఈనెల 27వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు cci ఒక ప్రకటనలో వెల్లడించింది. వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు రైతులు పత్తిని తీసుకురావచ్చని, యాప్లో స్లాట్లు బుక్ చేసుకోవచ్చని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

–పిటిసి, వరంగల్

**నీటి సరఫరా అంతరాయం....**

సూర్యాపేట జిల్లాలోని 95 MLD ఇమాంపేట త్రాగు నీటి శుద్ధి కేంద్రంలో అత్యవసర మెయింటెనెన్స్ పనులు చేపట్టడం వల్ల దాని పరిధిలోని మున్సిపాలి, గ్రామాలకు రేపటి నుంచి 26 వ తేదీ వరకు 3 రోజుల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఇమామ్ పేట మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. సూర్యాపేట కోదాడ మున్సిపాలిటీలతో పాటు చిలుకూరు, కోదాడ, అనంతగిరి, మునగాల, నడిగూడెం, పెన్ పహాడ్, సూర్యాపేట మండలాలలోని దాదాపు 200 గ్రామాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, అందువల్ల ఆయా గ్రామాల ప్రజలు తమకు అవసరమైన నీటిని ముందుగానే నిల్వ చేసుకోవలనీ, నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరమ్మతుల అనంతరం 27వ తేదీ ఉదయం నుంచి యధావిధిగా నీటి సరఫరా ఉంటుందని వివరించారు.

-పిటిసి, నల్లగొండ

**ఇంటర్ పరీక్షలు...**

ఈనెల 25 నుంచి మార్చి 16 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంచిర్యాల ఇంటర్ విద్యా అధికారి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా

ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల నుంచి 12 వేల మందికి పైగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

-పిటిసి, మంచిర్యాల

**<u>చేనేత దినోత్సవం:</u>**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని, అందజేసే పురస్కారాలకు రాష్ట్ర ప్రభుత్వం ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత, జౌళి శాఖ ఇన్చార్జి ఏడీ సంతోష్ కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల

**<u>రెండవ దశ అరైవ్ అలైవ్</u>**

ఆసిఫాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆధ్వర్యంలో పోలీసులు రెండవ దశ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. లింగాపూర్, జైనూర్, సిర్పూర్ యు మండలాలలో భద్రత నియమాల గురించి వివరిస్తున్నారు.

-పిటిసి, ఆసిఫాబాద్

**<u>బస్సు ప్రమాదం....</u>**

ఆసిఫాబాద్ డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు, ఈ ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 15 మంది గాయపడ్డారు. ఉట్నూర్ మండలం శ్యాంపూర్ వద్ద బస్సు అదుపుతప్పి బ్రిడ్జి పక్క నుండి వాగులో పడింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 32 మంది ప్రయాణిస్తున్నట్టు ఆసిఫాబాద్ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు.

-పిటిసి,ఆసిఫాబాద్.

**<u>డైవర్షన్ పాలిటిక్స్....</u>**

మున్సిపల్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మరల్చే విధానాలను అనుసరించారని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విమర్శించారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో MLA మాట్లాడుతూ... స్థానిక సమస్యలైన తాగునీరు,

పారిశుధ్యం, అభివృద్ధిని విస్మరించి, ప్రజల దృష్టి మరల్చడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు.

- పిటిసి, హైదరాబాద్

**యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు...**

యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈరోజు ఆరవ రోజు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈరోజు స్వామి వారు గోవర్ధనగిరి ధారి అలంకార సేవలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

- పిటిసి, యాదగిరిగుట్ట

**నారదముని రథోత్సవం**

జోగులాంబ గద్వాల జిల్లాకు సమీపంలో, కర్ణాటక తెలంగాణా సరిహద్దులోని నారదగడ్డలో చెన్నబసవేశ్వర స్వామి రథోత్సవం ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

-పిటిసి, జోగులాంబ గద్వాల

**వాలీబాల్ పోటీలు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, మండలం గర్జనపల్లికి చెందిన నగరపు ఆశ్రిత జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. జాతీయ స్థాయి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి సబ్ జూనియర్ అండర్ -16 విభాగంలో పశ్చిమ బెంగాల్ లో నిర్వహించే పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున హాజరు కానుంది.

–పిటిసి, రాజన్నసిరిసిల్ల

**పులుల సంచారం:**

పులుల సంచారం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అటవీ శాఖ అధికారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచించారు.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా